
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 28 ఫిబ్రవరి 2025


## సమాజాన్ని జాగృతపరిచేవి కళలని ఆలయ ఈవో చంద్ర శేఖర్ రెడ్డి

### - కవులకు కళాకారులకు మెట్టినిల్లుమెదక్ జిల్లా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ఏడుపాయల నవదుర్గ భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా మొదటి రోజు బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఏడుపాయల జాతర ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ భక్తికి సంబంధించిన వివిధ కళాకారులు భరతనాట్యం , పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మ భక్తి భావాన్ని కల్గించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని






మిగతా 8లో


## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాన్ని ఓటింగ్ పరిశీలనలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి







నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పలు మండలాల పోలింగ్ కేంద్రాలను ఓటింగ్ సరళి నీ జరుగుతున్న విధాననీ తదితర మండలాల నాయకులతో చర్చిస్తున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ తాజా మాజీ ఎంపిటిసి లింగారెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ ఎంపిటిసి కృష్ణ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సీమన్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమేనా?

### : సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: జర్నలిస్టులు సమాజానికి నిజమైన సేవ చేస్తున్నవారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు కీలక సూచనలు చేశారు.

**పెన్షన్ సౌకర్యం కల్పించాలి**

చాలా మంది జర్నలిస్టులు పదవీవిరమణ అనంతరం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రభుత్వం ప్రత్యేక పెన్షన్ అందించాలని జయరాజ్ కోరారు. సమాజానికి అహర్నిశలు సేవలు అందించిన జర్నలిస్టులు, వృద్ధాప్యంలో ప్రభుత్వ సహాయంతో గౌరవప్రదంగా జీవించేందుకు ఇది అవసరమని అభిప్రాయపడ్డారు.

**ఆరోగ్య కార్డులు - ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం**

జర్నలిస్టులు నిరంతరం వార్తల కోసం పరుగులు తీస్తుంటారని, ఒత్తిడితోపాటు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని జయరాజ్ అన్నారు. ఈ నేపథ్యంలో వారికి ఆరోగ్య కార్డులు మంజూరు చేసి, ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ వైద్యం పొందే వీలుండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందని పరిస్థితుల్లో, ప్రైవేట్ ఆసుపత్రుల వైపు వెళ్లాల్సిన అవసరం ఏర్పడుతుందని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఆందోళన కార్యక్రమాలు**

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు సీపీఎం మద్దతుగా నిలుస్తుందని, త్వరలోనే నిరసన కార్యక్రమాలు చేపడతామని జయరాజ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజలకు వాస్తవాలను చేరవేసే నిబద్ధత గల వృత్తిపరులని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## మహిళ దారుణ హత్య




మిగతా 4లో

# డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించండి - నిరాహార దీక్షలో పాల్గొన్న పాస్టర్లు



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ లో -ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డును -వెంటనే తొలగించండి అంటూ గుమ్మడిదల మండలంలోని చర్చి పాస్టర్స్ అసోసియేషన్స్ -ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. పచ్చని అడవి తల్లి వడిలో వ్యర్థాల డంపింగ్ యార్డును- ఏర్పాటు చేయనీయమంటూ నిరాహార దీక్ష చేపట్టారు. తక్షణమే- ఏర్పాటును విరమించుకోవాలని పాస్టర్లు దీక్ష చేపట్టారు. పాస్టర్ దినకర్ మాట్లాడుతూ... నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్న- డంపింగ్ యార్డ్ ను వెంటనే ఆపివేయాలంటూ -ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పచ్చని అడవి తల్లి ప్రకృతి ని ఇస్తుంటే- మరోపక్క ప్రభుత్వం ఇష్టారాజ్యంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరైనది -కాదు అని దీక్ష చేపట్టారు. డంపింగ్ యార్డ్ ను విరమించుకోకపోతే వెయ్యి మంది పాస్టర్లతో కలెక్టరేట్ ముట్టడిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో గుమ్మడిదల పాస్టర్ అసోసియేషన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ యంఎల్సీ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకున్న యాదగిరియాదవ్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : యంఎల్సీ ఎన్నికల్లో బిసి ఓటర్లు ఏకమయ్యారు.యంఎల్సీగా బిసి అభ్యర్థికి ఈ సారి పట్టంకట్టడం ఖాయమని రామాచంద్రాపురం మాజీ యంపిపి యాదగిరియాదవ్ తెలిపారు . యంఎల్సీ ఎన్నికల్లో బిసి వాదం బలంగా పనిచెసిందని ఫలితాలు సైతం బిసి అభ్యర్థికే అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభావితం చెస్తాయని ఆ దిశగానే బిసిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని యాదగిరియాదవ్ తెలిపారు.మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాలకు చెందిన బిసి టీచర్లు మరియు బిసి గ్రాడ్యూవెట్స్ తమ సత్తాను చూపిస్తారని యాదగిరి యాదవ్ తెలిపారు . జిల్లాపరిషత్ హైస్కూల్ రామచంద్రాపురంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### 70 శాతం పోలింగ్



మేజర్ న్యూస్,నంగునూరు: నంగునూరు మండల కేంద్రం లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నంగునూరు హైస్కూల్లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల పోలింగ్ బూత్ లో 1361 మంది ఓటర్లకు గాను 962 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 52 మంది ఓటర్లకు గాను 51 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా రాజగోపాలపేట పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పెద్ద చింతకుంటలో ఘనంగా బండ్ల ఊరేగింపు



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో గురువారం నాడు దుర్గామాతకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తోపాటు గ్రామ మాజీ సర్పంచ్ శివకుమార్ తో పాటు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గ్రామంలో బండ్ల ఊరేగింపు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ నర్సింగరావు బిక్షపతి గౌడ్ లక్ష్మణ్ కడారి నాగరాజు యాదా గౌడ్ ప్రభు గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అబ్దుల్,తండ్రి ఇమామ్,గురువారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మృతుని కుటుంబానికి గ్రామ నాయకుల ద్వారా 5వేల రుపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు 85.69 శాతం పోలింగ్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో 85.69 శాతం ఓటింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం తెలిపారు. మొత్తం 2,690 ఓటర్లకు గాను 2,305 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు. సంగారెడ్డి డివిజన్లో 81 శాతం, ఆందోళులో 91.35 శాతం, నారాయణఖేడ్లో 92.53 శాతం, జహీరాబాద్లో 93.52 శాతం ఓటింగ్ నమోదైనట్లు వివరించారు.ఈ సందర్భంగా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించిందని కలెక్టర్ ప్రశంసించారు. ఎన్నికల నిర్వహణకు సహకరించిన అధికారులకు, పోలీసు విభాగానికి కృతజ్ఞతలు తెలిపారు.

# క్రికెట్ టోర్నీ ఏర్పాటు

## క్రికెట్ టోర్నీ ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్చెరు మండల పరిధిలోని పాషమైలారం గ్రామంలో శివరాత్రి సందర్భంగా, సరిత సుధాకర్ గౌడ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీ, ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్ టోర్నీని ప్రారంభించారు.ఓఫైనల్ మ్యాచ్ వీక్షించి క్రీడాకారులకు బహుమతులు అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన మాట్లాడుతూ ... మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీ అభినందనీయం అని అన్నారు, క్రీడాకారులకు క్రీడలు , మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని ఆయన తెలిపారు, కాట శ్రీనివాస్ గౌడ్ ని సన్మానించిన పాషా మైలారం గ్రామస్తులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడాకారులు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని నందిగామ



గ్రామంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మల్లన్న కళ్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకొని మల్లన్న స్వామి కళ్యాణం అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామన్నారు.ఆ ఎల్లమ్మ కృపతో గ్రామస్తుల సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలో గురువారం నిర్వహించిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక బాలికల ప్రాథమీక పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలలో పట్టభద్రులు ఓట్లు 334 ఉండగా ఇందులో 267 ఓట్లు (80.శాతం) పోలయ్యాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో 30 మంది టీచర్లకు గాను 28 (93) శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎన్నికలను తహశీల్దార్ గ్రేస్బాయి, పోలీస్ సిబ్బందిలు పర్యవేక్షించారు.

# కన్నుల పండుగగా మల్లికార్జున భ్రమరాంబల కల్యాణం

మర్కుక్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని చేబర్తి నరసన్నపేట గ్రామాల మధ్యలో గల మల్లికార్జున స్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా గురువారం మల్లికార్జున స్వామి భ్రమరాంబల కళ్యాణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ కళ్యాణాన్ని తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అగ్నిగుండాలు తొక్కారు. జాతరకు హాజరైన భక్తులకు గ్రామానికి చెందిన భూకల శ్రీనివాస్ యాదవ్ అన్న ప్రసాదం దాత ఈ యొక్క కార్యక్రమాన్ని మాజీజెడ్పిటిసి ఏంబరి మంగమ్మ రామచంద్రంఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు రోజుల మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్న సౌకర్యాలు కల్పించారు. ఈ



కార్యక్రమంలో , గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు పెద్ద గొల్ల బాలయ్య దంపతులు భూకల మల్లేశం,భూకల లింగం,పర్వతాలు, వెంకటేష్, పూజారులు ఒగ్గు కళాకారులుగ్రామ యాదవ సంఘం కులస్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మశాల గృహ ప్రవేశం చేసిన మాజీ కౌన్సిలర్ గొనెపల్లి దేవలక్ష్మి, సంజీవరెడ్డి





దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: శ్రీ స్వయంభూ లింగం శ్రీ సోమేశ్వర ఆలయం లో స్వంత డబ్బులతో అంచనా సుమారుగా 9 లక్షలతో నూతంగా ధర్మశాల నిర్మాణం ఏర్పాటు చేసి గృహ ప్రవేశం చేసిన తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డ్ లో శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాల మహోత్సవంలో భాగంగా బుదవారం ఆలయ ప్రగణం లో తాజా మాజీ రెండవ వార్డ్ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి వారి స్వంత డబ్బులతో అంచనా సుమారు 9లక్షల పై తో ధర్మశాల నిర్మాణం చేపించి వారి కూతురు అల్లుడు సాయి రేషమా శ్రవణ్ రెడ్డి సాయి ప్రియ తో బుదవారం గృహ ప్రవేశం వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు మఠం సంఘమేశ్వర్ స్వామి ఆలయ అర్చకులు శ్రీ మఠం రంజిత్ స్వామి సోమేశ్వర స్వామి తో గృహ ప్రవేశం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామం లో అందరూ ఆయురారోగ్యాలతో పిల్లపాలతో పడి పంటలతో ఎల్లపుడూ సుఖసంతషాలతో ఉండాలని శ్రీ స్వయంభూ శ్రీ సోమేశ్వర స్వామి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులకు కొండే మావేవ్వ సహదేవ్ రెడ్డి సుమలత గోపాల్ రెడ్డి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఏ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ కుంభాల రవీందర్ నియామకం



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర సెలక్షన్ కమిటీ కమిటీ మెంబర్ గా ఎన్నిక అయిన కుంబాల రవిందర్ ను. ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ నియమించారు. హైదరాబాద్ లొ నేషనల్

**: బి ఎస్ ఏ రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ గా కుంబాల రవీందర్**

ఆఫీస్ లో రవీందర్ ను శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 25న మహారాష్ట్ర పూణేలో నిర్వహించే 18వ నేషనల్ కాన్ఫరెన్స్ఇండియాలోని మహారాష్ట్ర మధ్యప్రదేశ్ గుజరాత్ రాజస్థాన్ గోవా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారుగా 500 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్కి హాజరవుతారని తెలియజేశారు. ఈ అవార్డు మహాత్మా జ్యోతీరావుపూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవారత్న సాహిత్య రత్నతో పాటు అనేక రంగాలకు చెందిన సామాజిక ఉద్యమకారులు సంఘ సేవకులకు కవులు రచయితలు గాయకులకు అవార్డులు ను ప్రదానం చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 9959201086 లో సంప్రదించాలని ఆయన కోరారు. బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణకు గుర్రాల శ్రీనివాస్ ను రవీందర్ ను ఎంపిక చేసిన వీరిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# శాసన మండలి ఎన్నికల పోలింగ్ సర్వేను పరిశీలించిన : ఎన్నికల ఆబ్జర్వర్.జ్యోతి బుద్ధి ప్రకాష్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మెదక్-కరీంనగర్-నిజాంబాద్-అదిలాబాద్ పట్టబద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ సర్వేని గురువారం రోజున ఎన్నికల అబ్జర్వర్ జ్యోతి బుద్ధి ప్రకాష్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ లో ఏర్పాటుచేసిన పట్టభద్రుల శాసనమండలి పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి ఎన్నికల పరిశీలకులు సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు. ఓటర్లు ఓటు వేస్తున్న పద్ధతిని పరిశీలించారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు సీరియల్ నెంబర్ స్లిప్పులను అందించి ఎంత ఆలస్యమైనా అందరూ ఓటు వేసే వరకు పోలింగ్ నిర్వహించాలని పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో వద్ద ఈ సమయంలో జిల్లా



అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డీవో సదానందం తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మండల పరిధిలోనీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్ బూత్-లు ఏర్పాటు చేశారు, 420 ,421,తెలంగాణ శాసనమండలి మెదక్ ,నిజాంబాద్ ,ఆదిలాబాద్ ,కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి, మండల పరిధిలోని ఓటర్స్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, మహిళలు, యువకులు, పట్టభద్రులు, టీచర్స్ క్యూ లైన్ లో నించొని తన ఓటు హక్కును వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు, అమీన్ పూర్ మండల పరిధిలో 91.42 శాతం పోలింగ్ జరిగింది.

# ఘనంగా పైడి శ్రీధర్ గుప్తా జన్మదిన వేడుకలు

## శ్రీధర్ గుప్తను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సాపూర్ సూర్య మెజర్ న్యూస్: నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా శ్రీధర్ గుప్తా జన్మదిన వేడుకల కాంగ్రెస్ పార్టీల నాయకులు శ్రీధర్ గుప్తా ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీధర్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నాయకులు శ్రీనివాస్ గుప్తా మణిదీప్ రిజ్వాన్ దొంతి రవి ఆయా పార్టీల నాయకులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేస్తా



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : పైడి శ్రీధర్ గుప్తా వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో నర్సాపూర్ మున్సిపాలిటీ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తానని ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా అన్నారు గురువారం ఆయన జన్మదినం సందర్భంగా ఆయన మనసులోని మాటను విలేకరులకు తెలియజేశారు తను 25 సంవత్సరాలు వ్యాపార రంగంలో పని చేశారని అన్నారు పలు సామాజిక సేవా కార్యక్రమాలు సైతం చేపట్టినట్లు ఆయన తెలియజేశారు వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో తాను రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రజలు తనను ఆశీర్వదిస్తే మంచి సేవలు అందిస్తానని శ్రీధర్ గుప్తా గుర్తు చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి




రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో గురువారం పట్టభద్రులు,టీచర్ల ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని మెదక్ ఆర్డీవో రమాదేవి,పట్టభద్రులు 535,టీచర్లు35,మంది ఓటర్లు ఉన్నారని ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత కల్పించామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రులకు సంబంధించి 69శాతం, టీచర్లకు సంబంధించి 100కు 100శాతం పోలింగ్ అయినట్లు తాహసిల్దార్ సురేష్ కుమార్ అన్నారు. పోలింగ్ బాక్సులను కరీంనగర్ తరలించినట్లు తెలిపారు.

# పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న పట్టభద్రులు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంగా ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లకు సంబంధించి జిన్నారం మండలం లో మొత్తం 529 ఓట్లు ఉండగా 460 ఓట్లు పోలయ్యాయి. ఇందులో మహిళలు 150 కాగా, పురుషులు 310 మంది ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. దాదాపు 87% శాతం పోలింగ్ నమోదయింది. టీచర్ పోలింగ్‌లో 13 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని 100% శాతం ఓటింగ్ లో పాల్గొన్నారు. పోలింగ్ జరుగుతున్న తీరును తాసిల్దార్ బిక్షపతి, ఎస్సై నాగలక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు, టీచర్లు



మునిపల్లి మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం నాడు మండల కేంద్రమైన మునిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో పట్టబద్రులు, టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న అశోక్ కుమార్



కొండాపూర్ మేజర్ న్యూస్: గురువారం జరిగిన టీచర్ ఎమ్మెల్సీ టి పి టి ఎఫ్. యు డి ఎఫ్ బలపరిచిన వై. అశోక్ కుమార్ కొండాపూర్ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్న ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో విద్యావంతులైన వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పోలిస్ అన్న సేవలను అభినందించిన ఓటర్లు



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం రోజున నిర్వహించిన మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ జిల్లాల పట్ట భద్రుల శాసన మండలి ఎన్నికలకు ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన ఓటరు వికలాంగుడు కావడం తో అక్కడే పోలిస్ విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య వికలాంగుని పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్ళి సహాయం చేయడం తో చూసిన ఓటర్లు పోలిస్ హెడ్ కానిస్టేబుల్ చేసిన సేవలను అభినందించారు.


## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

రేగోడు మేజర్ న్యూస్: రేగోడు మండలంలో గురువారం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 349 పట్టభద్రులు ఓట్లకు గాను 269 ఓట్లు వేయగా 77 శాతం పోలింగ్ నమోదు అయింది. 18 ఉపాధ్యాయ ఓట్లకు గాను 18 ఓట్లు వేయగా 100 శాతం పోలింగ్ నమోదు అయిందని ఆర్ఐ ఫెరోజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

### ఎమ్మెల్సీ కోడ్ నీ పక్కన పెట్టిన వైనం.ఏరులై పారుతున్న మద్యం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం వ్యాప్తంగా విచ్చల విధిగా మద్యం అమ్మకాలు ఎమ్మెల్సీ కోడ్ ఉన్న పట్టించుకోని వైనం మత్తుకు బానిస అవుతున్న యువకులు మండలంలో ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే మద్యం దందా జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఎన్నో బెల్ట్ షాపులు వెలిసినా ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కూలికి వెళ్లి వచ్చిన సొమ్ము మద్యానికి అవుతుంది, అన్నీ తెలిసి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తున్నది. మరోవైపు మద్యం యజమానులు, బెల్ట్ షాపు నిర్వాహుకులు, అధికారుల మధ్య ఒప్పందాలతోనే ఈ దందా కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి మద్యం దందాను అడ్డుకోవాలని ప్రజలు



కోరుతున్నారు.

## వట్టిపల్లి 39 ఆరాధన మహోత్సవంలో

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్.



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్: శ్రీ వెంకట కాజా ఆశ్రమం లో శివరాత్రి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. క్రాంతి కిరణ్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్నారు. మానవజన్మలో గురుభక్తి చాల గొప్పది అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఓట్లల్లో భాగంగా, తన సొంత నియోజకవర్గం బూతు నం.399.వట్టిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటు వేసినారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ దారుణ హత్య



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం స్థానికంగా కలకలం రేపింది. శంభులింగేశ్వర ఆలయ వెనుక భాగంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంతో కలిసి విచారణ చేపట్టారు.

**మృతురాలి వివరాలు :** పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో మృతురాలిని నందికంది గ్రామానికి చెందిన సారలక్ష్మిగా గుర్తించారు. మృతదేహాన్ని పరిశీలించగా, తలకు తీవ్ర గాయాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆమెను దుండగులు హత్య చేసి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

**అత్యాచారం కోణం కూడా ఉందా?**

స్థానికుల అనుమానం ప్రకారం, ఆమెపై అత్యాచారం జరిపి అనంతరం హత్య చేసి ఉండొచ్చని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, దీనిపై పోలీసుల ఎలాంటి అధికారిక ధృవీకరణ లేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, పూర్తి నివేదిక కోసం ఎదురుచూస్తున్నారు.

**పోలీసుల దర్యాప్తు ముమ్మరం**

ఘటన గురించి సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు కేసును వేగంగా ఛేధించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజ్, ఫోరెన్సిక్ నివేదికల ఆధారంగా హత్యకు గల కారణాలను పరిశీలిస్తున్నారు.

**హత్య వెనుక ఎవరైనా అనుమానితులున్నారా?**

మృతురాలి కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం, ఆమెకు ఎవరితోనైనా విభేదాలున్నాయా అనే కోణంలో విచారణ జరుగుతోంది. గత కొంతకాలంగా ఆమెకు ఎవరైనా బెదిరింపులకు గురి చేశారా? అనే అంశాన్ని పోలీసులు పరిశోధిస్తున్నారు.

**న్యాయం కోసం స్థానికుల డిమాండ్ :** ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్న స్థానికులు నిందితులను త్వరగా గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళల భద్రతపై పోలీసులు మరింత దృష్టిపెట్టాలని, హత్యకు పాల్పడిన వారిని ఛేదించి శిక్ష వేయాలని కోరుతున్నారు.

## కుటుంబ సమేతంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం కుటుంబ సమేతంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి సంధ్యారెడ్డి డాక్టర్ అనురాగ్ రెడ్డి అన్వేష్ రెడ్డి దంపతులు పాల్గొని ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాల్లో ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

సంగారెడ్డి మేఘ న్యూస్ ప్రతినిధి: మహాశివరాత్రిని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లాలోని వివిధ శివాలయాల్లో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివ భక్తులతో ఆలయాలు హర్షోల్లాసంగా మారాయి. పూజా కార్యక్రమాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొని, మహాదేవుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంకరాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంధిగా రాజు, గౌరవ సలహాదారులు అనిశెట్టి జయప్రకాష్, యావాపురం శివప్రసాద్, జిల్లా యువజన అధ్యక్షుడు బుగ్గన్నగారి మల్లికార్జున్, అరవింద్ కుమార్ మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణలతో, ప్రత్యేక అలంకారాలతో భక్తులకు ఆధ్యాత్మిక శోభను అందించిన ఈ కళ్యాణ మహోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు,



అభిషేకాలు, హారతి కార్యక్రమాలతో ఆలయాలు పుణ్యక్షేత్రాలుగా మారాయి. మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రామాయంపేటలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

## - భారీ బందోబస్తు - 72 శాతం పోలింగ్





రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు (మెదక్, నిజామాబాద్ ,అదిలాబాద్, కరీంనగర్) గురువారం నాడు ప్రశాంతంగా ముగిసాయి. పట్లభద్రులు, ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 72 శాతముగా నమోదు అయినట్లు స్థానిక తహసిల్దార్ రజిని కుమారి తెలిపారు.

ఉదయం 8 గంటల నుండి ఇక్కడ పోలింగ్ ప్రారంభమై,సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ స్టేషన్ గేటు లోపల ఉన్న 117 మంది ఓటర్లకు అధికారులు స్లిప్పులు ఇచ్చి వారు ఓటు వేసే వరకు చర్యలు తీసుకున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 223,81 రెండు పోలీస్ స్టేషన్ల ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా ఉన్నతధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్ల ను మెదక్ ఆర్డీఓ రమాదేవి రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి తో కలిసి ఆకస్మికంగా సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును



పరిశీలించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రామాయంపేట ఎస్సై బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, బందోబస్తు ఏర్పాటు చేశారు.మొత్తం మీద పట్టబద్రులు 950 మంది ఉ ండగా అందులో (పురుషులు 429, మహిళలు 223 మంది) ఉ పాధ్యాయులు 81 మంది ఓటర్లు (అందులో64 మంది పురుషులు,17 మంది మహిళలు) ఉన్నారు.రెండు పోలీస్ స్టేషన్లో కూడా ఓటర్లు బారులు తీరి, తమ ఓపికతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రధానోపాధ్యాయుడు నవాత్ సురేష్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# రామాయంపేటలో కన్నుల పండుగగా శివ పార్వతుల కళ్యాణం

## - భక్తులకు అన్నదానం

రామాయంపేట మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామాయంపేట మార్కండేయ దేవాలయంలో, శ్రీశ్రీశ్రీ నాగులమ్మ సహిత ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగ గా జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ రకాల పూజ కార్యక్రమాలు కొనసాగగా, రాత్రి సమయంలో రెండు దేవాలయాల్లో కళ్యాణము నిర్వహించారు.. బ్రాహ్మణుల వేద మంత్రల మధ్య శివ పార్వతుల కళ్యాణం చూడముచ్చటగా జరిగింది.. రాత్రి సమయంలో నిర్వహించిన కళ్యాణంలో చాలామంది భక్తులు పాల్గొని స్వామి వారి కృపా కటాక్షం లను పొందారు... రంగు రంగుల విద్యుత్ దీపాలతో, వివిధ రకాల పుష్పాలతో దేవాలయాలను అలంకరింపజేశారు. రామాయంపేట మున్సిపల్ పరిధిలోని గొల్లపర్తి పాండ చెరువు కట్ట కింద ఉన్న శ్రీ శ్రీ శ్రీ నాగులమ్మ సహిత ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు గత సోమవారం నుండి గురువారం వరకు వివిధ రకాల పూజా





కార్యక్రమాలను నిర్వహించారు.. అందులో భాగంగానే శివపార్వతుల కళ్యాణం, అన్న ప్రసాద వితరణ చేపట్టారు.. కాగా స్థానిక మార్కండేయ దేవాలయంలో కూడా నిర్వాహకులు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిపారు.. భక్తులు ఉపవాస దీక్షలు ఉండి, రాత్రి జాగరణ చేస్తూ కళ్యాణాన్ని తిలకించారు... ఈ కార్యక్రమంలో స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షుడు మద్దెల రమేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దెల సత్యం, జిల్లా సంఘం కార్యదర్శి బల్ల యాదగిరి, నాయకులు సామల రవి, రాజమౌళి, బల్ల యాదగిరి, మోహన్, సుధాకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రాడ్యుయేషన్ టీచర్స్ ఎన్నికలు

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలలో ప్రశాంతంగా గ్రాడ్యుయేషన్ టీచర్స్ ఎన్నికలు గురువారం జరిగాయి. దుబ్బాక మండలములో పట్ట బద్రలు 2014కు గాను 1420ఓట్లు పోలయినవి. టీచర్స్ 196గాను 186ఓట్లు పోలయినవి శాతం 65.31-94.89 మిర్ దొడ్డి మండలము లో పట్ట బద్రులు 459 శాతం 72.00టీచర్స్ 25కు గాను 20పోలయినట్లు అర్ ఐ తెలిపారు. అక్బర్ పేట భుంపల్లి మండలము లో 492 ఓట్లు శాతం 73.12 తొగుట మండలములో పట్ట బద్రులు 620ఓట్లకు గాను 455ఓట్లు పోలయ్యాయి శాతం 73.03 టీచర్స్ 21కి గాను 12ఓట్లు పో లనవి శాతం 45 రాయపోలు మండలములో 504కు గాను 414ఓట్లు పో లయినట్లు వివిధ మండలాల అదికారులు తెలిపారు.

# వైభవంగా కొప్పోల్ జాతర

## కొప్పోల్ జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులు ఆకట్టుకున్న బండ్ల ఊరేగింపు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయం వద్ద ఎడ్ల బండ్ల ఊరేగింపు వైభవంగా జరిగింది. గురువారం నిర్వహించిన జాతరలో వివిధ గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్బంగా ఎడ్లబండ్లను అందంగా అలంకరించి యువకుల కేరింతలు, డప్పుచప్పుల మధ్య అంగరంగ వైభవంగా ఆలయం చుట్టూ ప్రదక్షణాలు చేయించారు. ఆలయంలో ఉమాసంగమేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పేట ఎస్ఐఐ.శంకర్, తహశీల్దార్ గ్రేసాబాయి, ఎంపీడీఓ రఫీఖ్ఉన్నీసాల అధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్





కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగాయి. కుకునూరుపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమిద్,గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి,తాహసిల్దార్ సుజాత,సిఐ లతీఫ్,ఎస్ఐ శ్రీనివాస్ పర్యవేక్షించారు. పోలింగ్ బూతుల వద్ద పోలీస్ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.పోలింగ్ ముగిసే సమయానికి పట్టుభద్రుల ఓటింగ్ 369...83.4% మరియు ఉపాధ్యాయుల 15....100% ఓటింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు.

# నరసన్నపేటలో దోమల నివారణకు

## మందు పిచికారి



మర్కుక్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామంలో గురువారం మర్కుక్ మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం గ్రామ మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి సొంత డబ్బులతో గ్రామంలో దోమల నివారణకు మందు పిచికారి చేయించారు .ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాధవి రా జి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి"" జస్వంత్ రెడ్డి "పర్వతాలు భూపాల్ రెడ్డి శ్రీశైలం గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సనత్ నగర్ డివిజన్‌ను ఆణిముత్యం చేశాం

## -కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



అమీర్ పేట,మేజర్ న్యూస్:బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో సనత్ నగర్ డివిజన్ ను ఆణిముత్యంగా చేశామని స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు.

డివిజన్ పరిధిలో రెండు ప్రాంతాల్లో రూ.77.5లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఓ రోల్ మోడల్ గా తయారు చేశారన్నారు.అందులో సనత్ నగర్ డివిజన్ ను ఆణిముత్యంగా మార్చడంలో ఎంతో సహకరించారని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృఎద్ధి పనులను చేపడతామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఏఈ జమీన్ భాషా,డబ్ల్యుఐ భాస్కర్, జెక్ కాలనీ ప్రతినిధులు డాక్టర్ మల్లు ప్రసాద్,సి.అనంత రెడ్డి,మాజీ వార్డుసభ్యుడు పి.మల్లా రెడ్డి,చందు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్జా ఖలీల్ బేగ్,షౌకత్,జి.రాజు,వసీం,ఇబ్రహీం,పురుషోత్తం,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మీ నగరంలో ఒకే రోజులో ఎసి, ఎయిర్ కూలర్ డెలివరీని అందిస్తోన్న క్రోమా

## సాయంత్రం 6 గంటలకులోపు ఆర్డర్ చేయండి, ఎంపిక చేసిన ఎయిర్ కండిషనర్లు, ఎయిర్ కూలర్లను ఒకే రోజులో డెలివరీ పొందండి

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఈ వేసవిలో, క్రోమా మీ నగరంలో ఒకే రోజులో ఎయిర్ కండిషనర్లు మరియు కూలర్ల డెలివరీతో వేడిని అధిగమించడాన్ని సులభతరం చేస్తోంది. గాడ్జెట్లు మరియు చిన్న ఉపకరణాల కోసం దాని త్వరిత డెలివరీ సేవ యొక్క విజయంపై ఆధారపడి, వినియోగదారులు ఇప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణ శీతలీకరణ సౌకర్యాన్ని ఆస్వాదించవచ్చు!సౌకర్యవంతమైన రీతిలో ఓమ్నిఛానల్ షాపింగ్ అనుభవాన్ని అందించాలనే తమ కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, క్రోమా ఇప్పుడు మీ సమీప దుకాణాలలో, క్రోమా. కమ్ మరియు టాటా న్యూ యాప్ ద్వారా సాయంత్రం 6 గంటలకు లోపు ఆర్డర్ చేసిన ఎంపిక చేసిన ఏసి లు మరియు ఎయిర్ కూలర్లను ఒకే రోజులో డెలివరీలను అందిస్తోంది.ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ (క్రోమా) సీఈఓ శిబాషిష్ రాయ్




మాట్లాడుతూ, ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ, ఏసి మరియు ఎయిర్ కూలర్ల ను ఒకే రోజులో డెలివరీ చేయటమనేది, మీకు మరింత దగ్గరగా క్రోమాను తీసుకురావడానికి మేము చేస్తోన్న ప్రయత్నాలలో భాగం. దేశవ్యాప్తంగా 28 నగరాల్లో ఒకే రోజు డెలివరీలను అందించనున్నామని వెల్లడించేందుకు మేము సంతోషిస్తున్నాము అని అన్నారు. ఈ వేసవి వేడిని అధిగమించండి ! ఏసిలు మరియు కూలర్లపై అదే రోజు డెలివరీని ఆస్వాదించడానికి మరియు ఆలస్యం చేయకుండా సౌకర్యాన్ని ప్రాధాన్యతగా చేసుకోవడానికి మీ సమీపంలోని క్రోమా స్టోర్లలో లేదా క్రోమా.కామ్ మరియు టాటా న్యూ లో ఆన్లైన్లో షాపింగ్ చేయాలనీ కోరారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరాదారుడు అరెస్టు....41కిలోల గంజాయి స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్,హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు.సంయుక్తంగా మధురానగర్ పోలీసులతోకల్సి అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్న ఓ ఘరానా అంతర్ రాష్ట్ర నిందితుడిని,డెలివరి బాయ్‌ను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....మధురానగర్ పి.ఎస్. పరిధిలో కె.టి.ఎం.బైక్‌మీద 25 కిలోల గంజాయిని తరలిస్తున్న శ్రీనివాసులువద్దనుంచి బైక్‌తోపాటు కొంత నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కూకట్‌పల్లి ప్రాంతంలో శ్రీనివాసులు నివాసంనుంచి 15కిలోల గంజాయితోపాటు ఏలక్ట్రిక్ ప్యాకింగ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. పేర్కొన్నారు. శ్రీనివాసులు తక్కువ ధరకు గంజాయిని అరకు,ఒడిశా,వైజాగ్‌లనుంచి కొనుగోలుచేసి,వీటిని అధిక ధరకు తనకు తెలిసన వారికి అమ్ముతూ విలాసవంతమైన జీవితాన్ని గడిపేవాడని డి.సి.పి. తెలిపారు. తమ పోలీసులకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు శ్రీనివాసులు,అతడికి సహకరించిన డెలివర్ బాయ్‌ను అరెస్టుచేసి,వారివద్దనుంచి 41.3 కిలోల గంజాయిని,ఓ ఏలక్ట్రిక్ మిషన్,కె.టి.ఎం. బైక్,మూడు మొబైల్ ఫోన్లు,రూ.40,440ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు.ఇన్‌స్పెక్టర్ జి.ఎస్.డేనియల్,ఎస్.ఐ.సి. వెంకట రాములు, మధురానగర్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాస్ వర్మ,ఎస్.ఐ. శివశంకర్‌తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలి

## అధికారులను ఆదేశించిన జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జోనల్, డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అందుబాటులో ఉండలని, అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించాలని అందుకు ఆర్టిఫిషియల్ ( ) సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.హెడ్ ఆఫీసులో హెచ్ఓడి లు కూడా అందుబాటులో ఉండేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. జోనల్, డిప్యూటీ కమీషనర్ కార్యాలయాల్లో కూడా సిసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఐటి అడిషనల్ కమీషనర్ ను కోరారు. హెడ్ ఆఫీస్ లో హెచ్ఓడి లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టి అదేవిధంగా జోనల్, డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలకు మీరే భాధ్యత కాబట్టి అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# కన్నులపండువగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం



నల్లకుంట, మేజర్ న్యూస్: మహాశివరాత్రిని పురస్కరించుకుని నల్లకుంట లోని శంకరమఠం ప్రాంగణంలో గురువారం శివ పార్వతుల కల్యాణ మహోత్సవాని నేత్ర పర్వంగా నిర్వహించారు.వేద మంత్రాల నడుమ జరిగిన కల్యాణ మహోత్సవంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాస మూర్తి దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పండితులు వివాహ మంత్రాల పరామార్ధలను భక్త జనరంజకంగా వివరించారు.లోక కల్యాణం కోరకు దేవతల కల్యాణ మహోత్సవాలను నిర్వహించడం భారతీయ సంస్కృఎతి, సంప్రదాయమని వేద పండితులు పేర్కొన్నారు

# 1న సనాతన ధర్మం పుస్తకావిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః యువకళావాహిని ఆధ్వర్యంలో శ్రీరాచకొండ మల్లికార్జునరావు రచించిన 'సనాతన ధర్మం' గ్రంథావిష్కరణ సభ మార్చి1న ఉదయం 10గం.లకు డా.కేవీ క్యాంపు కార్యాలయం లో ఏసీగార్డ్సలో నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి(రిటైర్డ్, ఐఏఎస్), సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు, డా.ఓలేటి పార్వతీశం, పి.రాజేంద్రకుమార్ సినీరచయిత, గుదిబండి వెంకటరెడ్డి(జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్) అతిథులుగా హాజరవుతున్నారు. గాయని సుప్రియా చక్రవర్తి బృందంచే సంగీత కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు లంకాలక్ష్మీనారాయణ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# బంగ్లాదేశీ యువతులతో అక్రమంగా వ్యభిచారం నిర్వహిస్తున్న గృహాలమీద దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంగ్లాదేశ్‌నుంచి వెస్ట్ బెంగాల్‌కు అక్రమంగా యువతులను,మైనర్లను తీసుకువచ్చి,వివిధ రాష్ట్రాలకు అమ్మాయిలను సరఫరా చేసి,రహస్యంగా వారిచేత వ్యభిచార గృహాలను నడుపుతున్న గృహాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేకంగా చాదర్‌ఘాట్,ఖైరతాబాద్ పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి, 18 మంది బంగ్లా వలసదారులను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి.అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....వెస్ట్ బెంగాల్‌కు చెందిన రజత్ మండల్ (39),జలీల్ సర్దార్ (36),బిస్త గఘాజీ (18),కామరుల్ షేఖ్ (36),బంగ్లాదేశ్ నివాసి మహ్మద్ రోనీ ఖాన్ (28),వెస్ట్ బెంగాల్ నివాసి మహబుర్ సర్దార్ (35),అరోహి మండల్ (21),ముంబాయి నివాసి మహ్మద్ బిలాల్ రిజా ఉల షేఖ్ (34),ఇద్దరు మైనర్ బాలికలు,ఓ మైనర్ బాలుడు, బెంగాల్ నివాసి అజరుల్ సేఖ్(38),బంగ్లాదేశ్ నివాసి రాహుల్ షరీఫుల్ షేఖ్(26),రోహిత్ మండల్ (29),రితోయ్ ఇస్లాం(24),మౌసమి షేక్ (30),బాబు షేక్ (37),శథి ఆక్తర్(26)లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సౌత్ జోన్ టీమ్ పోలీసులు చాదర్‌ఘాట్,ఖైరతాబాద్ పోలీసులతోకల్సి ఈ ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బ్రోతల్ హౌజ్‌లమీద దాడులు నిర్వహించారు, రెండు గ్రూపులుగా ఏర్పడి సెక్స్ వర్కర్‌లతోకల్పి మొత్తం 18 మంది ఈ వ్యభిచార గృహాన్ని నడుపుతున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. వెస్ట్ బెంగాల్‌కు చెందిన కామరుల్ షేక్,అజరుల్ షేక్‌లుకల్సి ఓ పథకాన్ని రచించి, బంగ్లాదేశ్‌నుంచి వలసగా బెంగాల్‌లో స్థిరపడి ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్న అమాయక యువతులను,మైనర్ బాలికలకు ఆశ చూయించి, తమవద్ద పనిచేస్తే,అధికంగా డబ్బులు ఇస్తామని, వారిని తమకు



తెలిసిన అనుచరులకు అప్పగించి,వారిచేత అక్రమంగా వ్యభిచారం,మసాజ్‌లు నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, అక్రమంగా నిర్వహిస్తున్న బ్రోతల్ హౌజ్‌లపై దాడులు నిర్వహించి,18 మందిని అరెస్టుచేసినట్లు వారిలో కొందరు మైనర్ బాలికలు,బాలుడుకూడ ఉన్నారని అదనపు డి.సి.పి. తెలిపారు. అరెస్టు అయిన వారిలో రితతై ఇస్లాం, మహ్మద్ రోనీ ఖాన్, జలీల్ సర్దార్, రజత్ మండల్‌లమీద తుకారాం,ఓ.యు.,రాజేంద్రనగర్ పి.ఎస్.లలో డకాయితతీ,పోస్కో చట్టంకింద కేసులుకూడ నమోదు అయినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర, ఇన్స్పెక్టర్లు ఎం. రాజు,ఎస్. రాజశేఖర్,ఎస్.ఐ.లు కె. నర్సింహులు,ఎం. మహేష్, జి. ఆంజనేయులు,ఎన్. నవీన్‌తోపాటు పోలస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో వైజ్ఞానిక ప్రదర్శన వీక్షణకు తరలిన విద్యార్థులు







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు బొల్లారం రాష్ట్రపతి భవన్ లో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షించేం దుకు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తరలి వెళ్లా రు. పాఠశాలల విద్యార్థులు రాష్ట్రపతి భవన్ కు వెళ్లేందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా బస్సులను ఏర్పా టు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు

గురువారం బీఆర్ఎస్ నాయకులు ఈ బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. జెడ్ పీ హెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ మల్కాజిగిరి, జెడ్ పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ మల్కాజిగిరి, జెడ్ పిహెచ్ఎస్ మౌలాలి, జెడ్ పీహెచ్ఎస్ నేరేడ్ మెట్, గవర్నమెంట్ హై స్కూల్ రైల్వే క్వార్టర్స్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రపతి భవన్ కు తరలి వెళ్లా రు. తమకు అక్కడికి వెళ్లేందుకు బస్సు సౌక ర్యం కల్పించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి పాఠశాల టీచర్లు, విద్యార్థు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాముయాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరు శురాం రెడ్డి, జేఏసి వెంకన్న, రాముయాదవ్, మురుగేశ్, అమీనుద్దీన్, చిన్నాయాదవ్, ఉపేందర్, బైరు అనిల్, సాయి గౌడ్, నర్సింగ్, వాసు, బాలకృష్ణ , వినీత్, సంతోష్ గుప్త, గౌలీకర్ దినేష్, నవాబ్, శివగౌడ్, సుమన్ గౌడ్, అరుణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో జాతీయ టెక్ ఫెస్ట్ హవానా ప్రారంభం

## సాంకేతిక ప్రతిభను ప్రదర్శిస్తున్న ఔత్సాహికులు, ఉత్తేజకరమైన సవాళ్లతో పోటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ హవానా-2025 గురువారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక నైపుణ్యం అనుభూతులతో స్ఫూర్తిని రగిల్చే ఈకార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగానికి చెందిన జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహిస్తోంది. అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించడానికి, సృజనాత్మకత ను పెంపొందించడానికి, అవకాశాల సరిహద్దులను పునర్నిర్వచించడానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం తోడ్పడుతోంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్ సీఐ)డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువ ఇంజనీర్లకు ఆవిష్కరణ, నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ రావు తన ప్రసంగం లో నొక్కి చెప్పారు. భవిష్యత్తు అనేది ఆవిష్కరణ లను స్వీకరించే, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతికతను అన్వయించే వారిదే. హవానా వంటి కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాలను పదును పెట్టడమే కాకుండా విద్యారంగం,పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గిస్తాయి .విద్యార్థులు హ్యాకథాన్లు,పేపర్ ప్రెజెంటేషన్లు, వర్క్ షాపుల వంటి పోటీల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. షోలాపూర్ లోని ఎన్ కే ఆర్చిడ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బీ.దఫేదార్ ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో పరిశ్రమ సమస్యలతో నిమగ్నమవ్వాలని ప్రోత్సహించారు. విజయానికి నాలుగు మంత్రులంటూ- ఆన్ లైన్ వనరులను ఒడుపుగా వినియోగించుకోవడం, నైపుణ్య అభివృద్ధిని మెరుగు పరచుకోవడం, పరిశ్రమ పరస్పర చర్యను పెంపొందించడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడమని చెప్పారు.విద్యార్థులు, సాంకేతిక ఔత్సాహికులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, ఉత్తేజకరమైన సవాళ్లతో పోటీ పడటానికి, విభిన్న సాంకేతిక డొమైన్లలో అంతర్దృష్టితో కూడిన జ్ఞాన-భాగస్వామ్య సెషన్లలో పాల్గొనడానికి హవానా ఒక అసాధారణ వేదికగా పనిచేస్తోంది. తదుపరి తరం ఆవిష్కర్తలను ప్రేరేపించడానికి, శక్తివంతం చేయడానికి రూపొందించబడిన పోటీలు, ఆచరణాత్మక వర్క్ షాపులు, ప్రదర్శనలు, నెట్ వర్కింగ్ అవకాశాలకు ఈ ఉత్సవం ఓ వేదికగా తోడ్పడుతోంది.హవానాలో భాగంగా, డ్రోన్ రేసింగ్, రోబో రేస్, లైన్ ఫాలోవర్స్,కోడెథాన్,ప్రోటో ఎక్స్ పో,గ్రిప్పర్ బాట్ ఛాలెంజ్, రోబో రెజ్లింగ్, 24 గంటల హ్యాకథాన్, రెప్లికా ఛాలెంజ్, పేపర్-పోస్టర్ ప్రెజెంటేషన్, రోబో సాకర్ వంటి పలు ఆకట్టుకునే పోటీలు జరిగాయి.వీటిని మించి,నైపుణ్య అభివృద్ధిలో హవానా కీలక పాత్ర పోషించింది. కృత్రిమ మేధస్సు, బ్లాక్ చెయిన్, రోబోటిక్స్ వంటి పరివర్తన సాంకేతికతలపై లోతైన అవగాహనను కల్పించింది. ప్రముఖ పరిశ్రమల నిపుణులు, పలు కంపెనీల





ప్రతినిధులతో ముఖాముఖి చర్చించే వీలు,కొత్త పరిచయాలు ఏర్పరడానికి దోహదపడింది. అంతేగాక, కెరీర్ అవకాశాలను కూడా అందించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అధ్యక్షత వహించగా, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి స్వాగతోపన్యాసం చేశారు. దేశ నలుమూలల నుంచి 40 కళాశాలలకు చెందిన 150 బృందాలు ఈ పోటీలలో పాల్గొంటున్నట్టు చెప్పారు. జీ-ఎలక్ట్రా అధ్యక్షుడు ఎం. సాయికృష్ణ స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్ కార్యకలాపాలపై నివేదికను సమర్పించగా, ఉపాధ్యక్షుడు జి. శౌరీ జేమ్స్ వందన సమర్పణ చేశారు. అధ్యాపకుడు ఎం. నరేష్ కుమార్ కార్యక్రమ నిర్వహణను సమన్వయం చేశారు. శు క్రవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగనుంది.

# వెంకటేశ్వరనగర్‌లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో గురువారం స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు, రాఘవేంద్ర స్వామి దేవాలయం దగ్గర పాడై పోయిన పవర్ బోర్ ను మరమ్మత్తు చేయిం చాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్, జలమండలి అధికారులతో బోర్ మరమ్మతు చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీ జి ఏం రమేష్, మేనేజర్ నవీన్, నాయకులు బాబు,కిషోర్, బ్రమ్మయ్య స్థానికులు మధుసుధన్, జగన్నా ద్, కులకర్ణి,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# నీటి సమస్యలను పరిష్కరించాలి

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ లో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకో వాలని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. ఈ మేరకు గురువారం ఆమె, ఖైరతాబాద్ జలమండలి జిఎం అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. గౌతంనగర్ డివిజన్ లో గత కొన్ని నెలలుగా మంచినీటి కష్టాలు అధికంగా ఉన్నాయని దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా గౌతంనగర్, వాణినగర్, ఏకలవ్యనగర్, యాదవ్ నగర్ తదితర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రైనేజీ, సమస్యలను పరిష్కరించాలని కోరారు. రోజు రోజుకు ఎండలు పెరిగి పోతుండటంతో స్థానిక ప్రజలు బిందెడు నీరు దొరకక నానా అవస్థలు పడుతున్నారని ఆమె తెలిపారు. అన్ని కాలనీ లకు రోజు విడిచి రోజు, మంచినీటిని సరఫరా చేసి, పాడైపో యిన బోర్ వెల్ లు మరమ్మత్తు చేయించి, ప్రజలకు నీటి సమస్య రాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, నర్సింగరావు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వీర్ భారతి సేన ఉడుత నవీన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వినాయక్ నగర్ లో శివరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యా త్మిక కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలయ్య, ఉపాధ్య క్షులు జీనుకుంట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి చేకూరి రామ్మోహన్, కార్యదర్శులు కాసర్ల నాగరాజు, పిట్టల భాస్కర్, పేపర్ శ్రీనివాస్, బొడ్డుల దశరథ్, జోగు శ్రీను, అప్పల శ్రీనివాస్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### శివరాత్రి ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్ సునీతయాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి మౌలాలి డివిజన్ పరిధిలోని సాయి నాథాపురంలో సాయి, బాలాజీ ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, జాగరణ వేడుకకు, అదే విధంగా నేరేడ్ మెట్ ఆంజ నేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికు మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ దంపతులు హాజరైనారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన కళాకారులకు కార్పొరేటర్ చేతులు మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరికి ఆ పరమేశ్వరుని ఆశీస్సులు లభిం చాలని కోరుతూ భక్తులకు మహా శివరాత్రి శు భాకాంక్షలు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షకులుగా అందరూ మారాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీని యర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, టీడీపీ నేత వగ్గు చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

# సమాజాన్ని జాగృతపరిచేవి కళలని ఆలయ ఈవో చంద్ర శేఖర్ రెడ్డి కవులకు కళాకారులకు మెట్టినిల్లుమెదక్ జిల్లా

అన్నారు.మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ



కలిగిస్తుందని అన్నారు.వారిలో ఉన్న ప్రతిభాపాటవాలుసమాజానికిఅవగతమవుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ



రాష్ట్ర ఆవిర్భావం మహాశివరాత్రి, వనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కాకర్లపూడి రామచంద్ర రాజు, అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా లోని ప్రసిద్ధ వన దుర్గ భవాని మాతాను దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రతి సంవత్సరం శివరాత్రి నుంచి మొదలయ్యే ఏడుపాయల వన దుర్గ భవాని జాతర తెలంగాణలోనే ముఖ్యమైన జాతరగా ప్రసిద్ధి గాంచింది ఈ ఏడుపాయల దుర్గ భవాని క్షేత్రంలో ఎన్నో పురాతన ఆనవాళ్లు ఉన్నాయి ఇక్కడ ప్రతి సంవత్సరము అంగరంగ వైభవంగా జాతర కొనసాగుతుంది వన దుర్గ దేవిని దర్శించుకుంటే కోరిన కోరిక లు నెరవేర్చి కొంగుబంగారం అవుతుంది గురువారం ఏడు-పాయల జాతరలో రథోత్సవం ఎట్ల బండ్లు తిరుగుతాయి కాబట్టి ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దుర్గమ్మను దర్శించుకుని తెలంగాణ రాష్ట్రం ప్రజలను మరియు నర్సాపూర్ కాంసెన్సీ ప్రజలను చల్లగా చూడాలని మొక్కులుచెల్లించుకుంది ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బి ఆర్ఎస్ యువత అధ్యక్షులు సంతోష్ రావు ఎంపీపీ మంజుల కాశీనాథ్ మండల సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ మండల నాయకులు అంజనిపుత్ర కృష్ణ కొల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ యాదా గౌడ్ ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్ చిట్యాల



యాదయ్య నరేందర్ రెడ్డి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ గోదావరి యువత విభాగం అధ్యక్షులు ఆంజనేయులు శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

రాయపోల్ మేజర్ న్యూస్: మెదక్, కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ లో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మందకోడిగా మొదలైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ఉపందుకుంది. ఈ ఎన్నిక బీజేపీ, కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎన్నికలను ప్రతిష్టత్మాకంగా తీసుకోవడంతో పోరు రసవత్తంగా మారింది. ముఖ్యంగా యువత, నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రభావం చూపనున్నారు. కాగా గతంలో కంటే ఈ ఎన్నికల్లో యువత భారీగా తరలి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాదా పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా రాయపోల్ మండలంలో పట్టబద్రులు 56 మంది ఉండగా 414 పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ 19 ఓట్లు ఉండగా 17 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ లతీఫ్. ఎస్సై రఘుపతి. పోలీస్ సిబ్బంది భారీ



బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఏడుపాయల పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని శవం

కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండల పరిధిలోని పొతంశెట్టిపల్లి గ్రామ శివారులో గల ఏడుపాయల దేవస్థానం కు వెళ్ళు మార్గంలో ఫస్ట్ బ్రిడ్జి ఫుట్ పాత్ పై ఒక గుర్తుతెలియనిశవం. వ్యక్తి యొక్క వయసు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుంది వ్యక్తి ఒంటిపై బూడిద రంగు దానిపై డిజైన్తో కూడిన ఫుల్ షర్టు మరియు బ్లూ కలర్ జీన్స్ పాయింట్ మరియు చాక్లెట్ కలర్ డ్రాయర్ కలవు మరియు కుడి చేయి పసుపు పచ్చని మరియు ఎరుపు రంగు గల దారము కలదు. అని ఫిర్యాదురాలకు విస్లావత్ అరుంధతి పోతంశెట్టిపల్లి పంచాయతీ సెక్రెటరీ గురువారం తేదీ 8:30 గంటల సమయంలో ఫిర్యాదు ఇవ్వగా కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ ఎఫ్ఐఆర్ నమోదు చూసి దర్యాప్తు చేస్తున్నారు. ఇట్టి వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసినచో ఎస్సై కొల్చారం సంప్రదించగలరు.8712657919 మరియు సిఐ మెదక్ రూరల్ 8712657916 తెలుపగలరు.



# పట్టభద్రులను కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన శాసనమండలి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి మాట్లాడారు.ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గుదామోదర్,బీసీసెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,శానగొండ శ్రావణ్,బైర సంతోష్,పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు అయన వెంట ఉన్నారు.

# కౌడిపల్లి మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు






- 82 % జరిగిన పట్టభద్రుల పోలింగ్
- టీచర్స్ ఎమ్మెల్సీ 8 కి 8 పోలైన ఓట్లు
- ప్రిసైడింగ్ ఆఫీసర్ రాజ్ నారాయణ

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలో కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 8 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైంది. మండలంలో పట్టభద్రుల ఓట్లు మొత్తం 489, టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు మొత్తం 8 నమోదయ్యాయి. ఉదయం నుండే పలు పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రాల సమీపంలో టెంట్లు వేసుకొని ఓటర్ల సమస్యలు ఉంటే సహకరించారు. మొత్తానికి పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా జరగగా మండలంలో పట్టభద్రులు ఓట్లు మొత్తం 489 కి 401 పోల్ కాగా టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు మొత్తం 8 ఉండగా 8 పోల్ అయ్యాయి. పట్టభద్రులు మరియు టీచర్స్ ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఉదయం ప్రారంభం నుండి సాయంత్రం 4 వరకు ఓటింగ్ ప్రశాంతంగా జరిగిందని ప్రిసైడింగ్ ఆఫీసర్ రాజ్ నారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

# కమనీయంగా భవానీ శంకర కళ్యాణం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని భవాని శంకర ఆలయంలో శివరాత్రి వేడుకల సందర్భంగా బుధవారం రాత్రి భవాని శంకరుల కల్యాణాన్ని అత్యంత కమనీయంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి దంపతులు కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించి శాస్త్రోక్తంగా భవాని శంకర కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.